తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 188
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం 16-02-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి



# కాళేశ్వరం పై కాగ్ నివేదిక

**గత ప్రభుత్వ విధానాలను తప్పు పట్టిన కాగ్**
**ఖర్చు పెరిగింది..అయకట్టు పెరగలేదు**
**అనుకూలంగా లేని ప్రదేశం లో మల్లన్న సాగర్**

**జయభేరి, హైదరాబాద్:**

కాళేశ్వరంపై కాగ్ నివేదికను ప్రభుత్వం గురువారం నాడు అసెంబ్లీ లో ప్రవేశపెట్టింది. రిపోర్ట్ లో గత ప్రభుత్వ విధానాలను కాగ్ తప్పు పట్టింది. ప్రాజెక్టు వ్యయం 122 శాతం పెరిగింది. కానీ ఆయకట్టు 52 శాతం మాత్రమే పెరిగింది. ప్రాజెక్టు డీపీఆర్కు ముందు రూ.25వేల కోట్లతో ప్రతిపాదనలు వున్నాయి. ప్రాజెక్ట్ వ్యయం రూ.63వేల352 కోట్ల నుంచి రూ.లక్షా 2వేల 267 కోట్లు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాజెక్టుతో కలిగే ప్రయోజనాలను ఎక్కువ చేసి చూపించారు. ఏటా విద్యుత్ చార్జీల కోసం రూ.10వేల 374 కోట్లు ఖర్చు అవుతుంది. అదనంగా నిర్వాహణ ఖర్చు రూ.272 కోట్లు. ప్రాజెక్టు నిర్వాహణ ఖర్చు ఏడాదికి రూ.10వేల 647 కోట్లు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.81,911 కోట్లు. ప్రాజెక్ట్ అంచనాలన్నిటికీ కలిపి ప్రభుత్వం ఒకేసారి అనుమతి ఇవ్వలేదు. విడతల వారీగా ఒక్కో పనికీ విడి విడిగా అనుమతులు జారీ చేశారు. 2022 మార్చి నాటికి మొత్తం రూ.లక్షా 10వేల 248 కోట్లు అనుమతులు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం నిధులను ఎలా సమకూర్చుకున్నారో. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవని కాగ్ పేర్కోంది. ప్రాజెక్ట్

..మిగతాది 2 లో



# మెడమీద తలకాయ ఉన్నోడు బీఆర్ఎస్ తో పోత్తు పెట్టుకోరు

2లో

- బీఆర్ఎస్ మునిగిపోయే నావ
- దేశవ్యాప్తంగా బీజేపీకి 400 సీట్లు రాబోతున్నయ్
- తెలంగాణలో ఒక్క సీటు కూడా రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకేంది ?
- బీఆర్ఎస్ సీనియర్లు బీజేపీలో చేరబోతున్నారనే సమాచారంతో కేసీఆర్ పొత్తు డ్రామాలాడుతున్నరు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ మిత్రులు
- పార్లమెంట్ లోపల, బయట కూడా కలిసే పనిచేస్తున్నారు
- గతంలోనూ పొత్తులు పెట్టుకున్న చరిత్ర ఈ రెండు పార్టీలది
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ వెల్లడి



# ఎలక్టోరల్ బాండ్లు చెల్లుబాటు కాదు

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:**

ఎలక్టోరల్ బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అని తేల్చి చెప్పింది. ఆర్టికల్ 19(1)(ఏ)తో పాటు సమాచార హక్కు చట్టానికి ఇవి విఘాతం కల్గిస్తున్నాయని స్పష్టం చేసింది. ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఏకగ్రీవ తీర్పునిచ్చింది. నల్లధనం నిర్మూలనకు ఎలక్టోరల్ బాండ్స్ ఒక్కటే మార్గం కాదని వెల్లడించింది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ ప్రోకోకి దారి తీస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం ఈ తీర్పునిచ్చింది. ఇది కచ్చితంగా ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందని స్పష్టం చేసింది. ఎలక్టోరల్ బాండ్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ పూర్తైన సందర్భంగా ఈ తీర్పు వెలువరించింది. ఈ బాండ్స్ని విక్రయించకూడదని ఆదేశించింది. విరాళాలిచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం తగదని మందలించింది. ఎన్నికల కమిషన్, SBI తమతమ వెబ్సైట్లలో ఈ వివరాలు పొందుపరచాలని తేల్చి చెప్పింది ధర్మాసనం. పార్టీలకు వచ్చిన నిధులు ఎవరు ఇచ్చారో తెలియాలని వెల్లడించింది. 2018లో జనవరిలో కేంద్ర ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్లు Schemeని తీసుకొచ్చింది. రాజకీయ పార్టీకి కానీ...ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులకు కానీ విరాళాలు అందించాలంటే ఈ బాండ్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ బాండ్ల ద్వారానే ఆయా పార్టీలు లేదా వ్యక్తులు విరాళాలు తీసుకోవచ్చు. బ్లాక్ మనీని అడ్డుకునేందుకు ఈ స్కీమ్ తీసుకొచ్చామని కేంద్రం చెప్పినప్పటికీ కొందరు దీన్ని

..మిగతాది 2 లో

# తెలంగాణలో సై అంటే సై

## హోరాహోరికి రెండు పార్టీలు





**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

తెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చి మూణ్నాళ్లు కాలేదు అప్పుడే లడాయి షురూ అయింది. ముందటి ప్రభుత్వపు ట్రేడ్ మార్కు పనులను టార్గెట్ చేసి మరీ కొడుతున్నారు కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. కోటి ఎకరాల మాగాణం ఘనకీర్తి, కేసీఆర్ భుజకీర్తి కాళేశ్వరం ప్రాజెక్టుపైనే ఫోకస్ పెట్టారు. కృష్ణాబోర్డు విషయంలో కొత్త ప్రభుత్వాన్ని ఇరుకన పెట్టడానికి కేసీఆర్ కొత్త ఉద్యమం ఎత్తుకుంటే... పాత ప్రాజెక్టులో బొక్కలు బయటకు తీసి.. లెక్కలు తేలుస్తానంటూ రేవంత్ రెడ్డి బయలుదేరారు. బయలుదేరడమంటే అట్లా ఇట్లా కాదు మందీమార్బలంతోటి నేరుగా ప్రాజెక్టు మీదనే ప్రెస్మీట్ పెట్టారు. మేడిగడ్డలో మీరు చేసేదేం లేదు మీ సంగతి తేలుస్తా అంటూ కేసీఆర్ సవాలు చేశారు. మొత్తం మీద రెండు పార్టీల హోరాహోరీకి రెడీ అవ్వడంతో సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజకీయం రంజుగా మారిపోయింది. నువ్వు కృష్ణా ప్రాజెక్టులకు అన్యాయం చేస్తున్నావు.. అని కేసీఆర్ అంటే.. నువ్వు గోదావరి ప్రాజెక్టుల్లో ఆల్రెడీ అన్యాయం చేసేశావ్ అని రేవంత్ అంటున్నారు. కృష్ణా జలాల్లో హక్కుల కోసం అని బీఆర్ఎస్ వాళ్లు మీటింగ్ తలపెడితే.. రాయలసీమ ఎత్తిపోతలకు సహకరించి ఆ హక్కుల కాలరాసింది మీరే అంటూ కాంగ్రెస్ వాళ్లు తగులుకుంటున్నారు. ఫలితంగా డ్యాముల్లో నీళ్లకు బదులు నిప్పులు పారుతున్నట్లైంది పరిస్థితి. తెలంగాణ అస్థిత్వమే నీళ్లు పై ఉంది. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలకు.. ఉద్యమానికి ఇంధన వనరు.... ఈ నీళ్లే. అలాంటి నీళ్ల పంచాయతీ మళ్లీ మొదలైంది. అయితే ఈసారి ఇది పొరుగు రాష్ట్రంలో కాదు... నీళ్ల వాటాల్లో హక్కుల కోసం ఇన్నాళ్లు నడిచిన వివాదం.. ఇప్పుడు రాజకీయ ఆధిపత్యం కోసం ఇంటర్నల్గా నడుస్తోంది.పదేళ్లపాటు అప్రతిహతంగా అధికారాన్ని చెలాయించిన తెలంగాణ పార్టీ, బీఆర్ఎస్ కు మొన్నటి ఎన్నికల్లో తగిలిన షాక్తో దిగొచ్చింది. పార్టీ ప్రస్థానమంతా పోరాటాలు, ఉద్యమాలతో నడిచిన బీఆర్ఎస్, అప్పటి టీఆర్స్ పార్టీ వైఖరిలో

..మిగతాది 2 లో



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీ.. వివాదం.. తీర్పు రిజర్వ్...

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 16**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎన్నిక వివాదంపై హైకోర్టులో ఇవాళ మరోసారి విచారణ జరిగింది. పిటిషన్పై గురువారం ఉదయం నుంచి కోర్టులో సుదీర్ఘంగా ఇరుపక్షాల వారు తమ వాదనలు వినిపించారు. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ తీర్పు వచ్చే వరకూ కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ ఎన్నికపై స్టేటస్ కో కొనసాగనుంది. ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ఖాన్లను నియమించడాన్ని

..మిగతాది 2 లో

# కేసీఆర్ గైర్హాజర్ కి కారణం ఏంటీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ను ధీటుగా ఎదుర్కొన్నామని వచ్చే సమావేశాల నుంచి టైగర్ వస్తుందని కాంగ్రెస్ పరిస్థితి తేలిపోతుందని కేటీఆర్ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షల సందర్భంగా దాదాపుగా ప్రతీ రోజూ ప్రకటనలు చేశారు. ఈ ప్రకటనలను చూసిన వారంతా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావడం ఖాయమనుకున్నారు. కానీ కేసీఆర్ రావడం లేదు. ఒక రోజు వచ్చేస్తున్నారని మీడియాకు సమాచారం ఇచ్చారు. కానీ రాలేదు. మధ్యలో నల్లగొండ సభకు హాజరు కావడంతో అనారోగ్యం కారణాన్నీ చెప్పే పరిస్థితి లేదు. ఓ వైపు కాంగ్రెస్ పార్టీ పదే పదే కార్నర్ చేస్తోంది. ఎవరు మాట్లాడినా విలువ లేదని ప్రతిపక్ష నేత రావాల్సిందేనని డిమాండ్ చేస్తోంది. అసెంబ్లీకి రాని వ్యక్తికి ప్రజలు ఎందుకు ఓట్లేస్తారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంత తీవ్రమైన దాడిని ఎదుర్కొంటున్నా కేసీఆర్ మాత్రం సభకు హాజరు కావడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. అధికారానికి దూరమైంది. ఆ తర్వాత కేసీఆర్ నగర సమీపంలోని ఎర్రవెల్లిలోని తన ఫార్మ్ హౌస్ లో



..మిగతాది 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరు

మెడమీద తలకాయ ఉన్నోడెవ్వరూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని, ఆ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని చెప్పారు. దేశవ్యాప్తంగా 400 సీట్లు బీజేపీకి రాబోతున్నాయని, ఒక్క సీటు రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకెందుకని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారని తెలుసుకున్న కేసీఆర్ పొత్తు పేరుతో డ్రామాలాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ బహిరంగ మిత్రులేనని, గతంలోనూ రెండు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిని ఓడించేందుకు కుట్ర చేశాయన్నారు. ప్రజాహిత తొలిదశ యాత్ర ముగింపు సందర్భంగా సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యాంశాలు... ప్రతిసారి బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటున్నాయని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలంతా ఆ పార్టీని వీడిపోతున్నారని తెలిసి కేసీఆర్ ఈ డ్రామాలాడుతున్నారు. వాస్తవానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకాలివి. బీఆర్ఎస్ కు చెందిన సీనియర్ నేతలు చాలా మంది బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారని తెలుసుకున్న కేసీఆర్ 'బీజేపీతో పొత్తు పెట్టుకోబోతున్నం. కేంద్ర పెద్దలతో మాట్లాడుతున్నా. మీరెవరూ పార్టీ వీడొద్దు.'' అని మోసపూరిత మాటలతో మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నేను చెబుతున్నా.. ''మెడకాయ మీద తలకాయ ఉన్నోడెవ్వడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోడు.

## కాళేశ్వరం పై కాగ్ నివేదిక

నిధులు సమకూర్చుకోవడం కోసం కేఐసిసిఎల్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలతో కేఐసిసిఎలక ద్వారా రూ.87,449 కోట్ల రుణాలు సమీకరించారు. ఆ రుణాలపై ఏటా 7.8 శాతం నుండి 10.9 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. కొమరవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రతిపాదించిన ప్రదేశం అనుకూలంగా లేదు. ప్రాజెక్ట్ నిర్మించే ప్రదేశంలో డీప్ సీటెడ్ వెర్టికల్ ఫాల్ట్ ఉందని ఎన్జీఆర్ఐ అధ్యయంలో పేర్కొంది. భూకంపాలపై లోతైన అధ్యయనాలేవి నిర్వహించకుండానే మల్లన్న సాగర్ నిర్మించారు. 50టీఎంసీల సామర్థ్యంతో రూ.6వేల126 కోట్లతో మల్లన్న సాగర్ నిర్మించారు. అంతరాష్ట్ర సమస్యలు..నిల్వ సామర్థ్యంపై సరైన అధ్యయనం చేయలేదు. కాళేశ్వరం బీపీఆర్ తయారు చేసిన వ్యాప్కోస్ పని తీరులో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ ప్రయోజనాల్లో అదనపు పెరుగుదల లేదు. విద్యుత్ వినియోగానికి ఏటా రూ.3,555 అదనపు వ్యయం పెరిగింది. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు ఉపయోగం లేకుండా పోయాయి. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల రూ.765 కోట్ల నష్టం వాటిల్లింది. పనుల అప్పగింతలో నీటిపారుదల శాఖ తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు.

## తెలంగాణలో సై అంటే సై

అధికారం తర్వాత మార్పు వచ్చిందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఓ రాజకీయ పార్టీగా నిర్ధిష్ట అజెండాతో వెళ్లడం ముందుకు సాగడం సరైందే అయినప్పటికీ... తెలంగాణ ప్రజలు ఆ పంథాను అంగీకరించలేకపోయారని.. తెలంగాణ అనే పేరుకే దూరం కావడాన్ని కూడా ఆమెదించలేకపోయారన్న చర్చ నడుస్తోంది. జరిగిన నష్టాన్ని సరిచేయాలన్న తలంపుతో బీఆర్ఎస్ చాలా త్వరగానే పాత పంథాలోకి వచ్చింది. కొత్త ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తోందని..ప్రాజెక్టులను కృష్ణా నదీ యాజమాన్య బోర్డు KRMB కు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని ఛలో నల్లగొండకు పిలుపునిచ్చింది. బీఆర్ఎస్ వ్యూహాన్ని ముందుగానే పసిగట్టిన ప్రభుత్వం KRMB విషయంలో అప్పటి ప్రభుత్వం తప్పు చేసిందని నిరూపించే ప్రయత్నం చేసింది. అప్పటి ముఖ్య కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలంగాణ ప్రాజెక్టులను యాజమాన్య బోర్డుకు అప్పగించేందుకు అంగీకరిస్తూ లేఖ రాశారని బయటపెట్టింది. దానిని సరిదిద్దడానికే ప్రాజెక్టులను KRMBకి అప్పగించమనే తీర్మానం చేస్తున్నామని .. దీనికి బీఆర్ఎస్ సహకరించాలని చెప్పింది. దీంతో బీఆర్ఎస్ కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంది. సభలో ముఖ్యమంత్రితో సహా మంత్రులంతా ముప్పేట దాడి చేస్తుంటే.. హరీశ్రావు ఒక్కరే ప్రతిఘటించారు. కృష్ణా ప్రాజెక్టులపై రాద్ధాంతం చేస్తున్న బీఆర్ఎస్ రాయలసీమ ఎత్తిపోతలకు సహకరించిందని కాంగ్రెస్ బాంబు పేల్చింది. రాయలసీమ ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియ పూర్తయ్యే వరకూ కేసీఆర్ ఉద్దేశ్య పూర్వకంగా అపెక్స్ కమిటీ సమావేశానికి గైర్హాజరయ్యారని.. బయటపెట్టింది. ఇది బీఆర్ఎస్ను దెబ్బతీసింది. ఓ వైపు కృష్ణా ప్రాజెక్టులపై దాడి కొనసాగిస్తూనే రేవంత్ పాత అస్త్రాన్ని బయటకు తీశారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ను టార్గెట్ చేశారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు ముందు మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడంతో బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. ఎన్నికల్లో గెలిచిన వెంటనే దానిపై విజిలెన్స్ ఎంక్వైరీ వేసి అవకాశం కోసం చూస్తున్న రేవంత్ సరైన సమయంలో టార్గెట్ ఫిక్స్ చేశారు. కేసీఆర్ నల్లగొండ సభ పెట్టిన రోజునే ఆయన మేడిగడ్డ యాత్ర మొదలుపెట్టారు. కాళేశ్వరం వెళదాం రండి రావుగారూ అంటూ కేసీఆర్ను టీజ్ కూడా చేశారు.

## కేసీఆర్ గైర్హాజర్ కి కారణం ఏంటీ

బాత్రూమ్ కి వెళుతూ జారిపడ్డారు. హైదరాబాద్ సోమాజీగూడ ఆస్పత్రిలో తుంటికి ఆపరేషన్ చేయించుకున్నారు. హైదరాబాద్ నందీనగర్ లోని తన ఇంట్లో ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకుని మళ్లీ ఫార్మ్ హౌస్ చేరుకున్నారు. పార్లమెంటు సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. నల్లగొండ సభకు హాజరయ్యారు. అయినా ఆయన మాత్రం అసెంబ్లీకి హాజరు కావడం లేదు. కేసీఆర్ సభకు హాజరు కాని అంశాన్ని కాంగ్రెస్ అడ్వాంటేజ్ గా తీసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత ఇప్పటికి రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. తొలి సమావేశానికి గానీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళి సై చేసిన ప్రసంగానికీ దూరంగానే ఉన్నారు. మధ్యలో ఒకరోజు వచ్చి స్పీకర్ గడ్డం ప్రసాదరావు ఛాంబర్ లో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి వెళ్లారు తప్ప అసెంబ్లీ వైపు రాలేదు. ''తెలంగాణ సమాజానికి నీళ్లు ప్రాణప్రాయం. కృష్ణా నదీ జలాలలపై ఐదారు జిల్లాలు ఆధారపడి బతుకుతున్నాయి. చర్చ జరుగుతున్నప్పుడు ఆ మహానుభావుడు ఫార్మ్ హౌస్ లో ఎందుకు దాక్కున్నాడు. ఇలా చేయడమంటే తెలంగాణ ప్రజల్ని అవమానించడమే. కీలకమైన చర్చ జరుగుతున్నప్పుడు ఆ పెద్దమనిషి సభకు రావాల్నా, లేదా. సభకు రాకుండా ఫార్మ్ హౌస్లో దాక్కుని తప్పించుకోవాలంటే ఎలా'' అని అసెంబ్లీలో ప్రశ్నించారు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి . తెలంగాణ ఉద్యమం పుట్టిందే నీళ్లు, నిధులు, నియామకాలపైన. అటువంటిది కృష్ణా నది జలాలపై నిర్మించిన ప్రాజెక్టులపై ఆధారపడి ఐదారు జిల్లాలు జీవనం సాగిస్తున్నాయి. అటువంటి ప్రాజెక్టులపై చర్చ సాగుతున్నప్పుడు కేసీఆర్ సభకు వచ్చి చర్చలో పాల్గొని సరైన సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు తామంతే ఒకతాటిపై ఉన్నామనే సంకేతం ఇస్తే బాగుండేదని. కానీ కేసీఆర్ ఆ పని చేయలేదని భావిస్తున్నారు. ప్రాంతీయ పార్టీలు.. ఎక్కువగా వ్యక్తుల ప్రాతిపదికగా లేదంటే కుటుంబాల నాయకత్వంలోనే నడుస్తుంటాయి. దానికి మిగతా వాళ్లు కట్టుబడి ఉండాలని రూల్ లేకపోయినా అంతసూత్రం మాత్రం అలాగే ఉంటుంది. అసెంబ్లీకి ఎందుకు రాలేదు అని ఎవరైనా అడిగితే ఏ వైపు నుంచి సమాధానం రాదు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీ..

సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. కొద్ది నెలల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు నామినేట్ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారి పేర్లను తిరస్కరించారు. అయితే గవర్నర్ తమ నియామకాలకు ఆమోదం తెలుపకపోవడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ రాష్ట్ర హైకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టికల్ 171 ప్రకారం తమను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసిందని.. దాన్ని తిరస్కరించే హక్కు గవర్నర్ లేదని వారు పేర్కొన్నారు. ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్లో ఉంది. ఈలోపే కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, అమీర్ అలీఖాన్లను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించడం, గవర్నర్ ఆమోదం తెలపడంపై దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టుకు వెళ్లారు.

# కంచర గాడిద.. రేసుగుర్రం... సన్నాసి! దద్దమ్మలు! దున్నపోతును కొనుక్కున్నది ఎవరు?

**తెలంగాణ శాసనసభ సమావేశాల్లో ప్రాజెక్టుల విషయం మాట్లాడే అంశం శాసనసభలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తావిస్తుండగా గత మాజీ ముఖ్యమంత్రి హాజరు కాకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇక ఇదే కెసిఆర్ నీళ్ల విషయంలో తమ గొంతును వినిపించాలని నల్లగొండలో సభను ఏర్పాటు చేసి మేడిగడ్డకు పోయి ఎంపీకుంటారో పీక్కోండి? సన్నాసి దద్దమ్మలు చేతగాని ప్రభుత్వం అనే బూతు పురాణం మొదలెట్టారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి కంచర గాడిద రేసుగుర్రం కథ మొదలేసుకొచ్చారు.. రాజకీయాల్లో శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు గత ప్రభుత్వంలో ఉన్న పాలన యంత్రాంగం ప్రతిపక్షంలో కూర్చోవడం ప్రజలు కట్టబెట్టిన అధికారం మరి అలాంటి అధికారాన్ని దుర్వినియోగం చేయవచ్చా ఎందుకు కేసీఆర్ రాలేకపోయారు నలగొండ సభకు వచ్చి ఏం మాట్లాడారు అనే విషయంపై జయభేరి రాజకీయ సమగ్ర విశ్లేషణలో భాగంగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...**




**జయభేరి, హైదరాబాద్:**

10 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎంగా కేసీఆర్ తనదైన ముద్రను వేసుకున్నాడు. దొర గడీలను నిర్మించుకొని 10 సంవత్సరాలలో విద్యా వ్యవస్థను చిన్న భిన్నం చేసి భూకబ్జా ఆక్రమణకు పాల్పడ్డాడని దొర పాలన అనిపించుకున్నాడని అనేక ఆరోపణలతో మూడవసారి ముఖ్యమంత్రిగా ప్రజలు అంగీకరించక కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం వచ్చి రెండు నెలలు కాకముందే ప్రతిపక్షంలో కూర్చున్న గత కెసిఆర్ అనుసర బృందం ప్రభుత్వం నశించాలి పోలీసులను నశించాలి అని ధర్నా చేయడం హాస్యాస్పదం.. నిజానికి ప్రతి రాజకీయ నాయకుడిలో మానవత్వం ఎక్కడో చోట దాగి ఉంటుంది. కానీ కెసిఆర్ కు అణువణువున అధికార దాహం తగ్గిపోలేదు అనేది నగ్నంగా కనిపిస్తోంది. ఒకవైపు శ్వేత పత్రాన్ని ప్రతి రంగంలో రిలీజ్ చేస్తూ గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల పై అవినీతి జరిగింది అంటూ జల వివాదంపై శ్వేత పత్రాన్ని ప్రవేశపెట్టే తరుణంలో గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభకు హాజరు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆరోగ్య కారణాల రీత్యా ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత మోకాళ్ళకు శస్త్ర చికిత్స జరిగిందని దాని తర్వాత కొన్ని రోజులు ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకొని ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కేసీఆర్ ఆ తరువాత మళ్లీ శాసనసభకు వచ్చిన దాఖలాలు లేవు. అంటే ఎమ్మెల్యేగా శాసనసభలో కూర్చోవడం తనకి ఇష్టం లేదు అనేది ఇక్కడ తేటతెల్లమవుతుంది. ఇక నల్లగొండ సభలో కేసీఆర్ ఆయన బృందం ఏర్పాటు చేసిన జల వివాదంపై సుదీర్ఘంగా మాట్లాడిన కేసీఆర్ తెలంగాణలో నన్ను తిరగనివ్వరా మీకు ఎంత ధైర్యం మేడిగడ్డకు పోయి ఏం పీక్కుంటారో పీక్కోండి సన్నాసి దద్దమ్మలు చేతగాని ప్రభుత్వం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మళ్ళీ అధికారం తనకే ఉందనే అహంకారాన్ని ప్రజలపై గట్టిగానే రుద్దారు. ఇంకా ఒక్క అడుగు ముందుకేస్తూ పాలిచ్చే బర్రె నమ్మి దున్నపోతును కొనుక్కున్నారు అంటే ఈ ప్రజలకు ఇంకా సిగ్గు లజ్జ అభిమానం ఉందా అనే ప్రశ్న మనకి మనమే వేసుకోవాలి. నిజమే పాలిచ్చే బర్రెను కేసీఆర్కు అప్పజెప్పిన ఈ సన్నాసి దద్దమ్మ ప్రజలే కదా ఈ రోజున దున్నపోతును కొనుక్కుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలకు బానిసలుగా ఉండాల్సిన ఈ రాజకీయ నాయకులు ప్రజలనే సన్నాసులు దద్దమ్మ అని మాటలు ప్రజాక్షేత్రంలో స్టేజి మీద నుంచి విసురుతుంటే చప్పట్లు కొట్టే ఈ జనాన్ని ఎవడు బాగు చేయలేడు. జల వివాదంపై జరుగుతున్న చర్చలో శాసనసభ కి కెసిఆర్ రాకపోవడం ఆ బాధ్యతను కడియం శ్రీహరి హరీష్ రావు తీసుకొని మాట్లాడుతుండడం అధికార పార్టీకి శశి విరం మింగుడు పడటం లేదు. అందుకే ఒకవైపు నల్లగొండ మీటింగ్ జరుగుతున్నప్పుడు సీఎం కేసీఆర్ తన మంత్రివర్గం ఎమ్మెల్యేలతో కలిసి మేడిగడ్డను సందర్శించి అక్కడ అధికారులతో లోపాలను సవివరంగా మీడియా పాయింట్లు ప్రవేశపెట్టి జనానికి కళ్ళు తెరిపించారు. ఇక ఇదే విషయంపై సీఎం రేవంత్ రెడ్డి మాటల్లో చెప్పాలి అంటే కంచర గాడిదను విడిచి పెట్టిన జనాలు రేసుగుర్రాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు అని చెప్పడం కెసిఆర్ కు ఎలక్కాయ పడ్డట్టు అయిపోయింది. ఎలాగూ కేసీఆర్ కు క చ రా అనే బిరుదు తెలంగాణ ప్రజలు చేసిన తరుణంలో సీఎం రేవంత్ రెడ్డికి రేసుగుర్రం అనే బిరుదును ఇచ్చారని చెప్పగానే చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవక ముందే మీరు హామీలు ఇచ్చారు కదా వాటిపై మేము అడుగుతున్నామని టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుండడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుంది. కడియం శ్రీహరి మర్యాదగా శాసనసభ గౌరవాన్ని కాపాడుతూ మాట్లాడిన గత ప్రభుత్వం అధికారంలో కనీసం ప్రశ్నించే తత్వాన్ని చంపుకొని బతకలేదా? చెప్పు చూపించిన బాల్క సుమన్ కెసిఆర్ పాదాలకు మడుగులొత్తలేదా? చిన్న దొర అని పిలిపించుకున్న కేటీఆర్ ఎన్నడైనా పది సంవత్సరాల్లో ఆటోలో తిరిగారా? అధికారం కోల్పోగానే అధికార దాహం తీరక పుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పసికూన పై తమ పంచాను విసురుతుంది బిఆర్ఎస్ పార్టీ. పది సంవత్సరాల కాలంలో ఇప్పుడే పుట్టిన నాలుగు నెలల పిల్ల తెలంగాణ రాష్ట్రాన్ని బాగు చేసుకుంటున్నాం అని 10 సంవత్సరాల కాలాన్ని జరుపుకుంటూ వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు నెలల పసికందును ఏమందాం అనే సోయి కూడా ఎందుకు లేకపోయిందో ఆ..నేతలే ఆలోచించుకోవాలి... "మేం చేస్తే సంసారం అవతలి వాళ్ళు చేస్తే వ్యభిచారం "అనే విధంగా గత తెలంగాణ పాలకుల పనితీరు రోజురోజుకు దిగజారిపోతూనే ఉంది. పది సంవత్సరాల కాలంలో తెలంగాణను అన్ని విధాల విధ్వంసం చేసిన కేసీఆర్ ప్రభుత్వం మూడవసారి అధికారం దక్కకపోయేసరికి ఆ ఫ్రస్టేషన్ భరించలేక నల్లగొండ సభలో తన కసిని తన అహంకారాన్ని పూర్తిగా ప్రజలను ఉద్దేశించి ప్రజలని తిట్టారు. ఇది అర్థం కాని ఆ జనం నవ్వుతూ కోతుల్ల చప్పట్లు కొట్టారు. కెసిఆర్ మాట్లాడిన ప్రతి మాట కాంగ్రెస్ ప్రభుత్వానికి కాదు ఆ ప్రభుత్వం కావాలని ఓట్లేసి గెలిపించిన ప్రజలకి వర్తిస్తుంది. నిజానికి ప్రజలు మార్పు కావాలనే ఉద్దేశంతో కేసీఆర్ను పక్కనపెట్టి మూడవ సారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పూర్తి మెజారిటీని అందించారు. అంటే కాంగ్రెస్ పార్టీపై ఎంతో నమ్మకం పెట్టుకొని దుర పాలన నుంచి విముక్తి కోరుతూ తెలంగాణను స్వేచ్ఛ జనజీవలోకి నడిపించామని సగర్వంగా తలెత్తుకొని ప్రజాపాలనకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా పాలనలో గత 15లలో కనీసం రేషన్ కార్డు కూడా అంది ఇవ్వలేని దుర్వేద్యమైన పాలనలో అణచబడ్డ నెట్టివేయబడ్డ హీనంగా చూడబడిన కుటుంబాల్లో కూడా ఓ కొత్త వెలుగులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అనేక అంశాలపై ప్రజలకు వివరిస్తూ దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించింది.. అలా దరఖాస్తులను నింపిన ప్రజలు డేటా ఎంట్రీ చేసిన ప్రభుత్వం త్వరలోనే మరో రెండు పథకాలకు శ్రీకారం చుడుతున్న రెండు నెలల కాలం వ్యవధిలోనే గత పదేళ్ల అధికారంలో ఉన్న నాయకులకు ఎందుకు అంతగా సంకలు గుద్దుకుంటున్నారు అర్థం కావడం లేదు. అంటే పదేళ్లలో మేము చేయని పనులు రెండు నెలల్లో మీరు చేస్తున్నారు మా ఉనికి దెబ్బతింటుంది అనే భయంతో లేనిపోని అపనిందలను ప్రజలకు కల్పిస్తూ మభ్యపెడుతూ కృష్ణా జలాల విషయంలో మీరే తప్పుదోవ పడుతున్నారని రెండు నెలల ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తల్లూడిన తాత ముక్కలు తిన్నట్టే అవుతుంది.. ఏ మాకు పండ్లు ఊడిపోయినాయి మేమెక్కడ తిన్నాం మటన్ చికెన్ అని వెనకటికి ఓ తాత అన్నట్టుగా గత ప్రభుత్వంలో పదేళ్ల పాలనలో మేము ఏం చేయలేదు మాకేం తెలవదు అని చెప్పుకొస్తున్న ఆ ప్రభుత్వానికి కాస్త జ్ఞానోదయం కావాలి... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రతి పేదవారి ఇంటిలో 200 యూనిట్ల వరకు ఫ్రీ పథకాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తూ ఇంకోవైపు సబ్సిడీపై ఇంటి అవసరాల కోసం ఉపయోగించే గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు అందించే పథకాలకు శ్రీకారం చుడుతూ అనేక యూత్ డిక్లరేషన్ ప్రవేశపెట్టడానికి కసరత్తు చేస్తూ కాలేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన అవినీతిని బయటకు తీస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి లెక్కలను పక్కాగా ఒక్కొక్కటిగా బయటికి తీస్తూ 60 రోజుల కాలం వ్యవధిలోనే రేసుగుర్రంలో పరిగెడుతుందని ప్రజల్లో బలంగా నమ్మకం ఉంది. ఇక జలవివాదంతో ఎంపీ ఎలక్షన్లో పబ్బం గడుపుకుందాం అని అనుకున్న గత బిఆర్ఎస్ పాలకులకు చేదు అనుభవమే మిగిలింది.

మొత్తానికి తెలంగాణ జల వివాదాన్ని ముందర పెట్టి రాజ్ అధికార ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తున్న ప్రజలు వివేకంతోనే ఆలోచిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో ఎవరికి అధికారం కట్టబెట్టాలో ఇప్పటికే నిర్ణయించుకున్నారు. నల్లగొండ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలు ప్రజలకు జ్ఞానోదయమైంది. మేము అధికారం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీకి అలాంటి వాళ్లను పట్టుకొని పాలిచ్చే బర్రెను అమ్మి దున్నపోతు తెచ్చుకున్నారు అని చెప్పడం ప్రజలను వెర్రి వెంగళప్పలను చేయడమే అన్నట్టుగా కేసీఆర్ ప్రసంగం సాగిందని ప్రజల్లో బలంగా వాదన రగులుతోంది.. ఇది కదా కెసిఆర్ నైజం అన్నట్టుగా ప్రజలకు కేసీఆర్ అసలు రూపం ఏంటో పూర్తిగా అర్థమైంది.. నల్లగొండ సభలో కేసీఆర్ మరొక అడుగు ముందుకు వేస్తూ కట్టె కాలే వరకు నేను పోరాడుతా అని చెప్పడం ఆయన ఎవరి కోసం దేనికోసం ఎందుకోసం పోరాడుతాడో క్లారిటీ ఇవ్వలేకపోయారు. 10 ఏళ్లు తెలంగాణను బాగు చెయ్యి అని ప్రజలు కేసీఆర్కు అధికారం ఇస్తే అన్ని రంగాల్లో విధ్వంసాన్ని సృష్టించిన కేసీఆర్ గడీల పాలనకు తెరలేపి శాసనసభను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పూర్తిగా అపహాస్యం చేయలేదా? అది చాలదన్నట్టు మా కేసీఆర్ ఫామ్ హౌస్ లో కూర్చుంటే ఏంది? శాసనసభకు రాకుంటే ఏంది ముఖ్యమంత్రి గానే పనిచేస్తాడు అని చెప్పుకొచ్చిన ఆనాటి క్యాబినెట్ వర్గం ఈనాడు ప్రతిపక్షంలో కూర్చొమని ప్రజలు ఆదేశిస్తే ప్రభుత్వాన్ని ఏమని ప్రశ్నిస్తారు? వంద రోజుల్లో అదే ఎందుకు చేయలేదా చేయలేదు ఇది ఎందుకు చేయలేదు అని అడగడం తప్ప మరే విషయాలపై మాట్లాడే అవకాశం గత పాలకులకు లేదు. ఎందుకంటే 10 సంవత్సరాల కాలంలో విద్య వైద్యం నీళ్లు నిధులు నియామకాలు అన్ని రంగాల్లో వ్యవస్థలను పూర్తిగా విధ్వంసం చేసిన ఘనత తెరాస నాయకులది. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీని గెలిపించుకోవాలో ఇప్పటికే ఖరారు చేసుకున్న సందర్భంలో జల వివాదాన్ని మరొకసారి పైకి తీస్తూ కేసీఆర్ అతని రాజకీయ బృందం బాగానే ప్రజలను వాడుకుంటున్న ప్రజలు శాసనసభ ఎన్నికల్లో తీర్పించినట్టుగానే పార్లమెంటు ఎన్నికల్లో తీర్పు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారనే విషయం ప్రజలకు ఇప్పటికే అర్థమైంది. అందుకనే కెసిఆర్ సన్నాసి దద్దమ్మ చేతగాని ప్రభుత్వం పరిపాలన చేయలేని ప్రభుత్వం అని ఎన్ని మాటలు అన్న ప్రజలు మాత్రం కంచర గాడిదగా అభివర్ణిస్తూ సీఎం రేవంత్ రెడ్డిని రేసుగుర్రం గా అభిమానిస్తూ అన్ని రంగాల్లో ప్రక్షాళన చేయాలని అధికారాన్ని కట్టబెట్టి ఆ దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరొకసారి నిర్మొహమాటంగా అధికారాన్ని కట్టబెట్టే అవకాశం లేకపోలేదు... అందుకే గాడిద గాడిదపనే చేస్తుంది గుర్రం గుర్రం పని చేస్తుంది. అంటే ఎవరి పని వారు చేసుకోవాలి.. ఎందుకంటే ప్రజలే న్యాయ నిర్ణేతలు... బిగ్ బాస్ లు... ఒక మాటలో కెసిఆర్ భాషలో చెప్పాలంటే పాలిచ్చే బర్రెను కాదని దున్నపోతును కొనుక్కున్న దద్దమ్మలు సన్నాసులు తెలివి తక్కువ వాళ్ళు? పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటేయాలో మీరే నిర్ణయించుకోండి మరి?

**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడవక ముందే మీరు హామీలు ఇచ్చారు కదా వాటిపై మేము అడుగుతున్నామని టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుండడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే అవుతుంది. కడియం శ్రీహరి మర్యాదగా శాసనసభ గౌరవాన్ని కాపాడుతూ మాట్లాడిన గత ప్రభుత్వం అధికారంలో కనీసం ప్రశ్నించే తత్వాన్ని చంపుకొని బతకలేదా? చెప్ప చూపించిన బాల్క సుమన్ కెసిఆర్ పాదాలకు మడుగులొత్తలేదా? చిన్న దొర అని పిలిపించుకున్న కేటీఆర్ ఎన్నడైనా పది సంవత్సరాల్లో ఆటోలో తిరిగారా? అధికారం కోల్పోగానే అధికార దాహం తీరక పుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పసికూన పై తమ పంచాను విసురుతుంది బిఆర్ఎస్ పార్టీ. పది సంవత్సరాల కాలంలో ఇప్పడే పుట్టిన నాలుగు నెలల పిల్ల తెలంగాణ రాష్ట్రాన్ని బాగు చేసుకుంటున్నాం అని 10 సంవత్సరాల కాలాన్ని జరుపుకుంటూ వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు నెలల పసికందును ఏమందాం అనే సోయి కూడా ఎందుకు లేకపోయిందో ఆ..నేతలే ఆలోచించుకోవాలి... "మేం చేస్తే సంసారం అవతలి వాళ్ళు చేస్తే వ్యభిచారం "అనే విధంగా గత తెలంగాణ పాలకుల పనితీరు రోజురోజుకు దిగజారిపోతూనే ఉంది.**



**...కడారి శ్రీనివాస్**
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత

# ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవాలాల్ బంజార వెల్ఫేర్ అస్సోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలలో ముఖ్య అతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహారాజ్ అని అభివర్ణించారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, వారి జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చిన మహానుభావుడు సేవాలాల్ మహారాజ్. సాంఘిక సమానత్వం






కావాలంటూ, బంజారాలు ఆర్థికంగా బలపడాలంటూ పలు బోధనలు చేశారని సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వారి ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేయడం, ఆత్మగౌరవ ప్రతీకగా బంజారా భవన్ నిర్మించి లంబాడీల జీవన విధానం, సంస్కృతిని తెలిపే విధంగా గ్యాలరీలు ఏర్పాటు చేసి,బంజారాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి,దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాశం బుచ్చియాదవ్, అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా త్రిలేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి వారికి షాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
జయభేరి, మేడిపల్లి

## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్ :**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలను గిరిజనులు ఆదర్శంగా తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.చర్లపల్లి డివిజన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లంబాడీల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ ఒకరని, కులదైవంగా భావించి ప్రతి ఒక్కరు ఆరాధిస్తారని తెలిపారు. ఆయన సేవా మార్గంలో ప్రతి ఒక్క గిరిజనుడు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ గారి ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల మనోభావాలను గుర్తించి ఆయావర్గాలకు సముచిత్త స్థానం కల్పించిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించించి వారిని ఘనంగా గౌరవించుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, గిరిజన సోదరులు పాల్గొన్నారు.



## మర్యాద పూర్వకంగా కలిసిన తుంకుంట మున్సిపల్ కమిషనర్

**జయభేరి, ఫిబ్రవరి 15:**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్. వెంకట్ గోపాల్ గురువారం నాడు ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను, జిల్లా మెజిస్ట్రేట్ గౌతం పోట్రూ అదేవిధంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తుంకుంట మున్సిపాలిటీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తూ జిల్లా అధికారులకు తోడ్పాటు అందిస్తానని ఈ సందర్భంగా నూతన కమిషనర్ తెలిపారు.

# బంజారా సమాజంలో ఉదయించిన సూర్యుడు సంత్ సేవాలాల్ మహరాజ్

- బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ ఘన నివాళులు
- భారత ప్రధాని నరేంద్ర మోడీ గిరిజన సోదరులను హక్కునా చేర్చుకునే విధంగా ఒక గిరిజన మహిళకి రాష్ట్రపతి స్థానాన్ని కల్పించడం
- చరిత్రలో నిలిచిపోయిన విధంగా తెలంగాణ గిరిజన యూనివర్సిటీ
- గిరిజన సోదరులు ప్రతి రంగంలో రాణించాలనే కేంద్ర ప్రభుత్వ పథకాలు
- గోర్ బంజారా సంఘానికి సలానికి కేటాయింపుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ కార్పొరేషన్ లో గోర్ బంజారా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 285 జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. బంజారా సోదరి సోదరీమణులకు సేవాలాల్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక సంఘసంస్కర్త, బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు అని.. బంజారా సోదరులు గత పది సంవత్సరాల క్రితం వెనుకబడిన జాతి మారుమూల గ్రామంలో ఎవరికీ తెలియకుండా బ్రతుకులు చూసామని కానీ ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారన్న దానికి నిదర్శనమే సద్గురు సంత్ సేవాలాల్ అని కొనియాడారు వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు గిరిజన సోదరులు హక్కునా చేర్చుకునే విధంగా ఒక గిరిజన మహిళకి రాష్ట్రపతి స్థానాన్ని కల్పించాలని. చరిత్రలో నిలిచిపోయిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశారని గిరిజన సోదరులు ప్రతి రంగంలో రాణించాలనే ఉద్దేశంతో బిజెపి పార్టీ కోరుకుంటుందని గోర్ బంజారా సంఘానికి సలానికి, ప్రతి సమస్యకి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని మీడియా ద్వారా తెలియజేశారు.

## బంజరాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్



**జయభేరి, మేడిపల్లి :**

బంజరాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని మేడిపల్లిలో సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు తారా సింగ్ నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాథోడ్, కమిటీ సభ్యులు గూగులోత్ శ్రీనివాస్ నాయక్, నేనావత్ చందులాల్ నాయక్, హర్ల నాయక్, ఉపేందర్ నాయక్, సోమ్లా నాయక్, జాతి పెద్దలు భూక్య మణిరాం నాయక్, సురేష్ నాయక్, రామకోటి నాయక్, జుమీలాల్ నాయక్, గూగులోత్ అరుణ బాయ్, సంధ్య రాథోడ్, అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ నిర్వహించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్




**జయభేరి, ఫిబ్రవరి 15:**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, ఆయా పార్టీల నేతలతో జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఈవిఎం, వివి ప్యాట్, బ్యాలెట్ బాక్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ నెల 5 నుండి ఈ ప్రక్రియ ప్రారంభమైందని ఇందులో 26 మంది ఈ సి ఐ. ఎల్ ఇంజనీర్ల బృందం పాల్గొన్నారని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 14,15 తేదిల్లో ఆయా పార్టీల నేతలతో మాక్ పోలింగ్ నిర్వహించినట్లు వెల్లడించారు. ఈవిఎం లను గొడౌన్ లలో భద్రపరిచి సీల్ చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో హరిప్రియ, తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి, ఆయా పార్టీల ప్రతినిధులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి

**జయభేరి, ఉప్పల్ :**



సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా చిలకానగర్ చౌరస్తాలో తుల్జా భవాని లంబాడ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కృష్ణా నాయక్ అధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబటి జగదీష్ ముదిరాజ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, గోని శ్రీకాంత్ ముదిరాజ్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, ఎడ్ల పరమేశ్వర్ తదితరులు పాల్గొని_ _ _. సేవాలాల్ మహారాజ్ సేవ ను కొనియాడారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన పెట్టాలని, అలాగే వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో సకినాల ప్రసాద్ నేత, హమీద్, ఉపేందర్, రాజు గౌడ్, సంతోష్ రెడ్డి, నరసింహ, ఇప్పా నరేష్, వాసు, ప్రతాప్ రెడ్డి, అశోక్, సాయి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





బోడుప్పల్ నగర పాలక సంస్థ నూతన కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన G. రామలింగం మేయర్ సామల బుచ్చిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమీషనర్ ని సాధారంగా ఆహ్వానించి స్వాగతం తెలిపి కార్పొరేషన్ లోని అభివృద్ధి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాటేపల్లి రామచంద్ర రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ BN రెడ్డి, తూంకుంట కమీషనర్ తదితరులు పాల్గొన్నారు.
జయభేరి, మేడిపల్లి

## బాండ్లు చెల్లుబాటు కాదు

సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వీటిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఇలా తీర్పునిచ్చింది. 2019 నుంచి ఇప్పటి వరకూ ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా రాజకీయ పార్టీలకు ఎంత మేర విరాళాలు వచ్చాయో లెక్కలన్నీ వెల్లడించాలని SBIని సుప్రీంకోర్టు ఆదేశించింది. మార్చి 13వ తేదీలోగా అన్ని వివరాలూ బయట పెట్టాలని స్పష్టం చేసింది. "ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ని సుప్రీంకోర్టు నిలిపివేసింది. అందులోని అన్ని ప్రొవిజన్స్ని పక్కన పెట్టేసింది. ఈ పథకం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని కోర్టు భావించింది. రాజకీయ పార్టీలకు ఎవరు విరాళాలు ఇస్తున్నారన్న కనీస సమాచారం ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. అది వాళ్ల హక్కు. అపరిమిత విరాళాలనూ నిలిపివేయాలని ఆదేశించింది" ఎలక్టోరల్ బాండ్స్ను వెంటనే నిలిపివేయాలని.. వాటిని అమ్మకూడదని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# మేడారం వెళ్లే భక్తులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త

**ఇంటి వద్దకే ప్రసాదం అందించాలని నిర్ణయం**

**జయభేరి, ఫిబ్రవరి 15:**




మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వెళ్లే భక్తులకు టీఎస్ ఆర్టీసీ శుభవార్త అందించింది. ఇంటి వద్దకే మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదం అందించాలని నిర్ణయించింది. ఇందుకు గాను ఆలయ కమిటీతో ఒప్పందం కుదుర్చుకుంది. మేడారం జాతరకు వెళ్లే భక్తులకు టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా అమ్మ వారి ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమ ను అందిస్తామని, ఇందుకు కేవలం 299 రూపాయలు చెల్లించవలసిందిగా పేర్కొంది. ఈ నెల 16 నుండి 25 వ తేదీ వరకు దగ్గర్లో ఉన్న ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో బుక్ చేసుకోవచ్చునని హాకింపేట డిపో మేనేజర్ బహుపది, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని డిపో పరిధిలోని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9959226144, 9154298832, 8008736888 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చునని వారు వెల్లడించారు.



తెలంగాణ టు వీలర్ మెకానిక్ వెల్ఫర్ అసోసియేషన్లో గురువారం మేడిపల్లి మండలము జంట మున్సిపల్ కార్పొరేషన్ లో గల మెకానిక్ లు అందరూ ఏకగ్రీవంగా ఎస్ గోపాల్ ను ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే వైస్ ప్రెసిడెంట్ పి మహేందర్ రెడ్డి రక్షిత బైక్ పాయింట్ చెంగిచెర్ల, జనరల్ సెక్రెటరీ సతీష్ రెడ్డి పిర్జాదిగూడ, ట్రెజర్ బాలరాజ్ బోడుప్పల్, జాయింట్ సెక్రెటరీ అనిల్ పిఎన్ టి కాలనీ, సలహాదారులు కృష్ణారెడ్డి, సలీం, గోవర్ధన్ రెడ్డి, పురుషోత్తం, మహేష్ గౌడ్, ఎస్కే అబ్దుల్లా, ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, కిరణ్, వెంకట్, బాలు, హనుమంత రెడ్డి, మిరాజ్, శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
జయభేరి, మేడిపల్లి



## నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపాలిటి నూతన కమిషనర్ నాగిరెడ్డి ని పలువురు బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మేడ్చల్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు కొండం అంజనేయులు ఆధ్వర్యంలో నూతన కమిషనర్ గా నాగిరెడ్డి బాధితులు స్వీకరించి నందున శాలువాతో సన్మానించారు. అంతరం మేడ్చల్ మున్సిపాలిటి లో ఉన్న పలు సమస్యలను కమిషనర్ కు వివరించారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జకట ప్రేమ్ దాస్, బిజెపి నాయకులు చేరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మైసరి రాజు, లవంగము శ్రీకాంత్, నాగ రాజు, ఒగ్గు వినోద్, పి. సుదాకర్ రెడ్డి, వంశీధర్రెడ్డి, రతన్ రాథోడ్, జి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ BRS పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి పై వీగిన అవిశ్వాసం

**దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్ పై వీగిన అవిశ్వాసం**



**జయభేరి, నల్లగొండ :**

దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి పై అసమ్మతి డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం మేరకు గురువారం దేవరకొండ పిఏసిఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సహకార సంఘం అధికారి కిరణ్ హాజరు అయ్యారు. దేవరకొండ పిఏసిఎస్ పరిధిలో మొత్తం 13 మంది డైరెక్టర్లు వున్నారు. వీరిలో చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఉమెందర్ కుమార్ తో పాటు పది మంది బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు దారులు కాగా ముగ్గురు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికయ్యారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరవాత దేవరకొండ పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేస్తూ తొమ్మిది మంది డైరెక్టర్లు తమ సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన పత్రాన్ని జనవరి 24వ తేదీన డిసిఓకు అందజేశారు. కాగా గురువారం దేవరకొండ పిఏసిఎస్ కార్యాలయంలో డిసిఓ కిరణ్ హాజరు కాగా నిర్దేశించిన సమయం మధ్యాహ్నం ఒకటి గంట వరకు ఏ ఒక్క డైరెక్టర్ కూడా హాజరు కాకపోవడంతో డిసిఓ కిరణ్ అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించారు.

## కామ్రేడ్ దర్మాబిక్షం నివాళులర్పించచన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు




**జయభేరి, దేవరకొండ :**

కామ్రేడ్ దర్మాబిక్షం 102వ జయంతి సందర్భంగా దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించచన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ... ధర్మ బిక్షం చిన్ననాటి నుండి విప్లవ భావజాలం కలిగి ఉండి దేశ స్వాతంత్రతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసిన ఘన చరిత్ర ఒకవైపు దున్నేవాడిదే భూమి అని భూమిని పంచిన చరిత్ర దోర నిబాంచన్ అనేదాని నుండి దోరఏందిరో వాడి పీకుడేందిరో అనే ప్రశ్నించే తత్వాన్ని ప్రజలలో చైతన్య పరచడమే కాక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని ధోరల నుంచి ప్రజలను విముక్తి చేసిన ఘన చరిత్ర ధర్మబిక్షం దని అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అనేక పాఠశాలలను హాస్టల్స్ ను నెలకొల్పి ఉచిత విద్యను అందించడమే గాక భారతదేశ స్వతంత్రానంతరం రెండు దఫాలు పార్లమెంటు సభ్యునిగా అలాగే శాసనసభ్యులుగా కొనసాగారు గీత పనివారుల సంఘం ఏర్పాటు చేసి దున్నేవానికి భూమి గీసేవానికే చెట్టు కావాలని పోరాడి 5 ఏళ్లు జైలు జీవితం గడిపారని కల్లు గీత కార్మికుల యొక్క అభ్యున్నతికి పాటుపడటమేకాక బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు ఎనలేని సేవలు చేసి ప్రజల్లో మార్పు తెచ్చిన చరిత్రకారుడు ధర్మ బిక్షం వారి యొక్క త్యాగాలు సేవలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి ఆశయాలను కొనసాగించడానికి నేటి యువత కంకణ బద్దలై ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, గీతా పనివారాల సంఘం డివిజన్ కార్యదర్శి కుంభం జయరాములు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,సిపిఐ పట్టణ కార్యదర్శి జులూరి వెంకట్రాములు,గీతా పనివారాల సంఘం,సిపిఐ నాయకులు ఎండి మైనోద్దీన్,బొడ్డు లక్ష్మయ్య,కాటం గోవర్ధన్,పగిళ్ళ బుచ్చయ్య, కిన్నెర బారిములు,పన్నాల శ్రీను, ఏశామోని మల్లేష్,దాసరి రాములు,వి.బక్కయ్య,కావాలి బాల్రాం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నింటా ముందుండాలి

**విద్యార్థులతో కలిసి 5కె రన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**జయభేరి, మేడ్చల్ :**

మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండాలని మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్మెన్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వండర్ ఉమెన్స్ 5 కె రన్ ఫర్ ఇక్వాలిటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి రన్ ప్రారంభించారు. 5కె రన్ లో విద్యార్థులతో మల్లారెడ్డి పరుగులు తీశారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా దృడంగా ఉండాలన్నారు. దైనందిన జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరమని, నిత్యం వ్యాయామం, యోగా వంటి కార్యక్రమాలు చేపట్టాలని వాటితో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. తన ఉషారుకు యోగ,వ్యాయామం వంటి శారీరక శ్రమ తోడ్పాటు ఇస్తున్నామని మల్లారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులతో కలిసి జుంబా వంటి డ్యాన్స్ కార్యక్రమాలు మల్లారెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థిణులతో పెద్ద ఎత్తున్న 5 కె రన్ చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం పలువురు విద్యార్థిణులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి గ్రూప్స్ కార్యదర్శి మహేందర్ రెడ్డి, డైరెక్టర్ శాలినీ రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవిలత, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీ.ఎస్.కె రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.





## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**క్రికెట్ ట్రోఫీ పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి ఈటల రాజేందర్.**

**జయభేరి, మేడ్చల్ :**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని స్నేహా భావాన్ని పెంపొందిస్తాయని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో నిర్వాహకులు రామిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి క్రికెట్ టోర్నీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. క్రీడల వలన శారీరక దార్యుడంతో పాటు స్నేహాభావాన్ని పెంపొందించవచ్చన్నారు. క్రీడల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు క్రీడాకారుడికి ఉంటుందన్నారు. అనంతరం క్రికెట్ టోర్నీ నిర్వాహకులు రామిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 24,25 తేదీలలో జిడిమెట్ల లో రెండు రోజులు డే అండ్ నైట్ నాకౌట్ మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుందని క్రీడాకారులు, యువకులు పెద్ద ఎత్తున ఈ టోర్నీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈటల ఫర్ మల్కాజిగిరి క్రికెట్ ట్రోఫీ 2024 పేరుతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విజేతలకు బహుమతిగా రూ.లక్ష రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణాయదవ్, షిప్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ రాజయ్య యాదవ్, బిజెపి నాయకులు మల్లారెడ్డి, భారత్ సింహా రెడ్డి, నిర్వాహకులు కళ్యాణ్, ముప్పిడి రాజశేఖర్, మనోహర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**బీఆర్ టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**

**జయభేరి, మేడ్చల్ :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విదానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మే, గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్ టియూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం పలు పరిశ్రమలో కకార్మికులను కలిసి దేశ వ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్బంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విదానాలను నిరసిస్తూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వానికి రేపటి బంద్ తో తగిన బుద్ధి వచ్చేలా చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడేలా సవరణలు చేసి కార్మికులను, రైతులను మోసం చేస్తుందని ఆవేధన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే బంద్ లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వనుకు పుట్టెలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు భీమ్ నాయుడు, శ్రీనాధ్, స్మరణ్, నరేష్, మున్నా నవీన్, కిరణ్, వినయ్, సాయి రెడ్డి, ఆనంద్, చైతన్య, అబిత్ ఖాన్, సంతోష్, బాలు, కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలను సహించం

**జయభేరి, ఇల్లందు కొత్తగూడెం :**

ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ,పోలీస్,ఫారెస్ట్,మైనింగ్,టీఎస్ యండిసి, రవాణా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఇసుక మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వాహనాల తనిఖీలు చేపట్టేందుకు అంతర్రాష్ట్ర చెక్ పోస్టుల వద్ద 24 గంటల తనిఖీలు చేపట్టాలని చెప్పారు. మణుగూరు పినపాక మండలాల్లో వాహనాలు తనిఖీ చేయడానికి చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుండి మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక తీస్తే కఠిన చర్యలు తీసుకావాలని మైనింగ్, టిఎస్ యండిసి, రెవెన్యూ,పోలీసు అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా పరిమితికి మించి అదనపు లోడుతో రవాణా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయాలని చెప్పారు. అక్రమ రవాణా అధిక లోడింగ్ వాహనాలను పట్టుకుంటే అట్టు సమాచారాన్ని మైనింగ్ అధికారులకు అందజేయాలని చెప్పారు. రాత్రి సమయాల్లో రవాణా చేసే అవకాశాలుంటాయని అందువల్ల నిరంతరం పటిష్ట తనిఖీలు జరగాలని కోరారు. ఒక వాహనం కూడా చెక్పోస్ట్ దాటి వెళ్లడానికి వీలులేదని అలా వెళ్లిన పక్షంలో సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జిల్లా చెక్పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు నిర్వహించేందుకు రెవెన్యూ, పోలీసు, ఫారెస్ట్ సిబ్బందితో ఏర్పాటు చేసిన టిముల యొక్క జాబితా అందజేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే చర్యలను ఎంత మాత్రం సహించొద్దని కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనుమతి ఇచ్చిన రీచ్ స్టాక్ పాయింట్ల నుండి మాత్రమే ఇసుక తరలించడానికి అనుమతి ఉందని ఆయా ప్రాంతాల్లో పటిష్ట పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అనుమతి లేని రీచ్ల నుండి ఇసుకను తరలిస్తే అట్టి వాహనాన్ని సీజ్ చేయాలని చెప్పారు. ఇసుక రవాణా చేయు వాహనాల బిల్లును తనిఖీ చేయాలని కోరారు. జిల్లాలో ఇసుక పుష్కలంగా ఉందని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మేరకు అనుమతి తీసుకోవాలని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్పి రోహిత్ రాజ్ ,ఐటీడీఏ పీవో ప్రతిక్ జైన్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ రాంబాబు డి ఆర్ డి ఓ విద్యా చందన ఎస్పి పరతోష్ పంకజ్ రవాణా అధికారి వేణు మైనింగ్ ఏ డి జై సింగ్ టి ఎస్ ఎం డి సి పి ఓ శ్రీనివాస్, సర్వే ఏడి కుసుమకుమారి డిఎస్పీలు తహసీల్దారులు పాల్గొన్నారు.





## పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**జయభేరి, ఇల్లందు :**

స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఇల్లందు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ కు హాజరైన 600 మంది విద్యార్థులు ఈ యొక్క టాలెంట్ టెస్ట్ కు ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ తమలపాటి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశ్నాపత్రాలని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలు అనేవి విద్యార్థులను మరింత దృఢంగా తయారు చేయడానికి ,వారు ఎదుర్కొనే బోర్డు ఎగ్జామ్స్ కు ముందుగా సన్నదమయ్యే ప్రయత్నంలో భాగమే ఈ యొక్క టాలెంట్ టెస్ట్ అని, దాంతోపాటు వారికి పరీక్షనే భయం కూడా తొలగిపోతుందని ఈ యొక్క వేదికను ఉపయోగించుకొని విద్యార్థులు అందరూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు మరింత ప్రిపరేషన్ కావాలని, విద్యార్థులు మంచి నడవడికతో క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారన్నారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, మార్గదర్శిని స్కూల్ డైరెక్టర్ రాధాకృష్ణ గారు, మాంటిసోరి,సరస్వతి,కాకతీయ,ప్రియదర్శిని ,సింగరేణి, మాస్టర్ మైండ్స్,జవహర్, చెప్పక బృందం అజయ్, కిరణ్, ఉష, నయీమ్, ప్రవీణ్ ఇతర అధ్యాపక బృందం ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సాయి, అపర్ణదేవి,చౌరుష్ పాల్గొన్నారు.

## కె ఓ సి ప్రభావిత ప్రాంతాల ప్రజలు అభిప్రాయ సేకరణ

**కలెక్టర్ ప్రియాంక అలా**




**జయభేరి, టేకులపల్లి :**

కోయగూడెం ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తి పెంచుట కొరకు ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రోడ్డుపై దుమ్ము, వాయు కాలుష్యం, జల కాలుష్యం, శబ్ద కాలుష్యం పై సభ దృష్టికి తీసుకొచ్చారు. తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, కాలుష్యం నియంత్రణ మండలి కొత్తగూడెం (ఈఈ) బి. రవీందర్, ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్, జనరల్ మేనేజర్ (పర్యావరణం) గణపతి, ఎస్ ఓ టు జి ఎం మల్లారపు మల్లయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ ప్రహ్లాద, బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ సౌరబ్ సుమన్, ఇతర ఏరియా గనుల విభాగాల ఉన్నతాధికారులు ట్రేడ్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేణుక చౌదరికి శుభాకాంక్షలు

**జయభేరి, ఇల్లందు :**

మాజీ కేంద్ర మంత్రి వర్యులు ఖమ్మం జిల్లా రేణుక చౌదరి ని తెలంగాణ రాష్ట రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నిక చేసిన ఏఐసీసీ నాయకులు సోనియా గాంధీ మల్లికార్జున్ ఖర్గే ,ప్రియాంక గాంధీ ,వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి లకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో వారి నివాసం లో రేణుక చౌదరి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి, వడ్లమూడి సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్, మాజీ టీపీసీసీ నాయకులు, బయ్యారం మాజీ ఎం పి పి గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మండల అధ్యక్షులు రావుల విష్ణు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌరీశెట్టి వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## దేవర విడుదలపై క్లారిటీ వచ్చేది అప్పుడే..

'ఆర్ఆర్ఆర్' తర్వాత తారక్ ఇమేజ్ పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ఆయన పాన్ వరల్డ్ స్టార్. అందుకే దాదాపు 300కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ రేంజ్‌లో 'దేవర' చిత్రాన్ని నిర్మిస్తున్నారు నిర్మాతలు నందమూరి కల్యాణ్‌రామ్, సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. హాలీవుడ్ స్టంట్ కొరియోగ్రాఫర్ కెన్నీ బేట్స్ తీర్చిదిద్దిన పోరాటలు సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులోని అండర్‌వాటర్ సీక్వెన్స్ కోసం జోడించిన వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులను అద్భుతమైన అనుభూతికి లోనుచేస్తాయని వారు అంటున్నారు. ఇదిలావుంటే ఈ సినిమాను ఏప్రిల్ 5న విడుదల చేయాలని నిర్మాతలు భావించిన విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా షూటింగ్ సమయంలో ఇందులో విలన్‌గా నటిస్తున్న సైఫ్ అలీఖాన్ గాయపడటంతో షూటింగ్ కాస్త జాప్యం జరిగింది. దాంతో విడుదల తేదీని కూడా వాయిదా వేశారు. సైఫ్ విశ్రాంతిలో ఉండటంతో ఆయన లేని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు కొరటాల. సైఫ్ వస్తే మిగతా టాకీ కూడా పూర్తి చేస్తారు. అప్పుడుకానీ విడుదల తేదీపై క్లారిటీ రాదని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే మాంటేజస్ సాంగ్ చిత్రీకరణ పూర్తయింది. నాలుగు పాటల చిత్రీకరణ మిగిలివుంది. ఇందులో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.



## అరుదైన ఘనత

కన్నడ సోయగం రష్మిక మందన్న తిరుగులేని విజయాలతో దూసుకుపోతున్నది. 'పుష్ప' చిత్రంలో శ్రీవల్లి పాత్రతో దేశవ్యాప్తంగా యువతరానికి చేరువకావడమే కాకుండా నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది. ఇటీవల విడుదలైన 'యానిమల్' సినిమాలో గీతాంజలి పాత్రలో అద్భుత అభినయంతో మరింత పేరు సంపాదించుకుంది. తాజాగా ఈ అమ్మడు మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.

ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన 'ఫోర్బ్స్ ఇండియా అండర్ 30' జాబితాలో అగ్ర స్థానంలో నిలిచింది. వివిధ రంగాల్లో విశేషంగా రాణిస్తున్న 30 ఏళ్ల లోపు ప్రతిభావంతుల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేయగా..అందులో రష్మిక మందన్న అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేసింది రష్మిక మందన్న. ప్రస్తుతం ఈ భామ 'పుష్ప2' షూటింగ్‌లో పాల్గొంటున్నది. ధనుష్‌నాగార్జున మల్టీస్టారర్‌లో కూడా రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్నది.

## సందేశంతో సుందరం మాస్టర్

హర్ష, దివ్యశ్రీపాద ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. కల్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హీరో రవితేజ, సుధీర్‌కుమార్ నిర్మించారు. ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకురానుంది. గురువారం ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా అగ్ర నటుడు చిరంజీవి వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ ...ట్రైలర్ చాలా బాగుందని, హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్లుందని ప్రశంసించారు. ఆసాంతం కామెడీ ప్రధానంగా ఈ సినిమా తీశారని అర్థమవుతోందని అన్నారు. సుందరం మాస్టర్ పాత్ర మనలో ఒకరిగా ఉంటుందని, కామెడీతో పాటు అద్భుతమైన డ్రామా ఉంటుందని, అందరినీ ఆలోచింపజేసే చిత్రమిదని హీరో హర్ష తెలిపారు. 'ఓ గిరిజన గ్రామంలో అందరూ అనర్గళంగా ఇంగ్లిష్ మాట్లాడటానికి ఓ బలమైన కారణం ఉంటుంది. అదేంటో సినిమా చూస్తే తెలుస్తుంది. నేను చూసిన సంఘటనలతో కథ రాసుకున్నా' అని దర్శకుడు కల్యాణ్ సంతోష్ పేర్కొన్నారు. రవితేజతో కలిసి ఈ సినిమా తీశానని, ఆయన ఎంతగానో సహకారం అందించారని నిర్మాత సుధీర్ కుమార్ అన్నారు.



## సినిమాలకు రీ ఎంట్రీ ఇస్తున్న మెగా డాటర్

టాలీవుడ్ మెగా డాటర్ నిహారిక సినిమాలకు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తోంది. RDX లాంటి బ్లాక్ బస్టర్ కొట్టిన మలయాళ నటుడు షాన్ నిగమ్ తో కలిసి నిహారిక నటించబోతుంది. షాన్ నిగమ్, కలైయరసన్, నిహారిక, ఐశ్వర్య దత్తా ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న తాజా చిత్రం మద్రాస్ కారన్. ఈ సినిమాకు వాలిమోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఈ చిత్ర షూటింగ్ పూజా కార్యక్రమాలతో మొదలైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు పాన్‌రామ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్ కు శుభాకాంక్షలు తెలిపారు. వాలిమోహన్ దాస్ మాట్లాడుతూ.. మద్రాస్ కారన్ మంచి యాక్షన్, డ్రామా కథా చిత్రంగా ఉంటుందని చిత్ర షూటింగ్ చైన్నై, మదురై, కొచ్చి ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు దర్శకుడు తెలిపాడు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com